# తండ్రియైన అబ్రాహాము

మూడవ పాఠము

## అబ్రాహాము జీవితము: ఆధునిక అనువర్తనము

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


**ఉపోద్ఘాతం ... 1**

**అబ్రాహాము మరియు యేసు ... 2**

**అబ్రాహాము సంతానము ... 3**

ఏకత్వము... 3

సంతానముగా క్రీస్తు... 6

**ముఖ్య అంశములు ... 7**

దేవుని కృప... 8

అబ్రాహాము చూపిన స్వామిభక్తి ... 8

అబ్రాహామునకు ఆశీర్వాదములు ... 9

అబ్రాహాము ద్వారా ఆశీర్వాదములు... 9

**ఇశ్రాయేలు మరియు సంఘము ... 11**

**అబ్రాహాము సంతానము ... 12**

సంఖ్యాపరమైన వైశాల్యము ...12

జాతిపరమైన గుర్తింపు ...13

ఆత్మీయ స్వభావము ...14

చారిత్రిక పరిస్థితి ...16

**ముఖ్య అంశములు ... 18**

దేవుని కృప...18

అబ్రాహాము చూపిన స్వామిభక్తి ...19

అబ్రాహామునకు ఆశీర్వాదములు ... 20

అబ్రాహాము ద్వారా ఆశీర్వాదములు... 20

**ముగింపు ... 21**





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# తండ్రియైన అబ్రాహాము

మూడవ పాఠము

అబ్రాహాము జీవితము: ఆధునిక అనువర్తనము

## ఉపోద్ఘాతం

అనేకమంది ఆధునిక ప్రజలు బైబిలును గూర్చి ఏదైనా ఒక విషయమును అర్థము చేసుకొనుటకు కష్టపడతారంటే, అది ఇది: కొన్ని వేల సంవత్సరముల క్రితం వ్రాయబడిన వృత్తాంతములకు నేడు మన జీవితములను నడిపించు సామర్థ్యము ఉన్నదని ఊహించుట కష్టము. మరియు బైబిలులో అబ్రాహామును గూర్చిన వృత్తాంతములకు కూడా ఇది వర్తిస్తుంది. అబ్రాహాము స్వయంగా నాలుగు వేల సంవత్సరముల క్రితం జీవించాడు, మరియు అతనిని గూర్చిన వృత్తాంతములు మూడు వేల ఆరువందల సంవత్సరముల క్రితం వ్రాయబడినవి. అయితే క్రీస్తు అనుచరులముగా, ఈ వృత్తాంతములు లేఖనములో భాగమైయున్నవని, కాబట్టి ఆధునిక ప్రజలకు కూడా ప్రయోజనకరముగా ఉంటాయను విషయముకు మనము కట్టుబడియున్నాము.

కాని ఇలా కట్టుబడి ఉన్న తరువాత కూడా ఈ ప్రశ్న మాత్రం ఎదురవుతు ఉంటుంది: అబ్రాహామును గూర్చిన ఈ వృత్తాంతములు నేడు మన జీవితములకు ఏ విధంగా వర్తిస్తాయి? అబ్రాహాముకు మనకు మధ్య ఉన్న నాలుగు వేల సంవత్సరముల వ్యవధితో మనము ఏ విధంగా సంధిని కనుగొంటాము?

ఈ పాఠ్య క్రమమునకు మనము తండ్రియైన అబ్రాహాము అని పేరు పెట్టాము, ఎందుకంటే ఆదికాండములో కనిపించు విధముగా అబ్రాహాము యొక్క జీవితమును మనము విశదపరచుచున్నాము. ఈ పాఠ్యక్రమము యొక్క పరిచయ పాఠములలో ఇది మూడవ పాఠము, మరియు దీనికి "అబ్రాహాము జీవితము: ఆధునిక అనువర్తనము" అను శీర్షికనిచ్చాము. ఈ పాఠములో, అబ్రాహామును గూర్చి మాట్లాడు ఆదికాండములోని అధ్యాయముల నుండి ఆధునిక అనువర్తనమును వెలికితీయగల సరియైన విధానము మీద దృష్టిపెడుతూ అబ్రాహాము జీవితమును గూర్చిన మన అవలోకనమును ముగించుదాము. అబ్రాహామును గూర్చిన వృత్తాంతములను మన జీవితములకు ఏ విధంగా అనువర్తించుకోవాలి? అవి నేడు మన మీద ఎలాంటి ప్రభావములను చూపాలి?

అబ్రాహాము జీవితము మన లోకమునకు ఏ విధంగా అనువర్తించబడుతుందో గ్రహించుటకు, మనము రెండు దిశలలో చూద్దాము: మొదటిగా, అబ్రాహాము మరియు యేసు మధ్య ఉన్న సంబంధములు, మరియు రెండవదిగా, ఇశ్రాయేలులోని వాస్తవిక శ్రోతలకు మరియు సంఘములోని ఆధునిక శ్రోతలకు మధ్య ఉన్న సంబంధములు.

అబ్రాహాము జీవితము యొక్క ఆధునిక అనువర్తనమును చూచుటకు ముందు, మునుపటి పాఠంలో మనము చూసిన విషయములను సమీక్షించుటకు ఒక నిమిషము కేటాయించుదాము. అబ్రాహాము యొక్క వృత్తాంతము ఐదు సౌష్టవ దశలుగా విభజించబడుతుంది అని మనము నేర్చుకున్నాము. మొదటిగా అబ్రాహాము యొక్క జీవితము 11:10-12:9లో ఉన్న అబ్రాహాము నేపధ్యము మరియు ఆరంభ అనుభవాలతో ఆరంభమవుతుంది. తరువాత, 12:10-14:24లోని అనేక ఉపాఖ్యానాలు ఇతర ప్రజల ప్రతినిధులతో అబ్రాహాము చేసిన ఆరంభ సంకర్షణల మీద దృష్టిపెడతాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

15:1-17:27లోని మూడవ మరియు అబ్రాహాము జీవితము యొక్క కేంద్రీయ భాగము అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధన మీద దృష్టిపెడుతుంది. అబ్రాహాము జీవితము యొక్క నాల్గవ భాగము 18:1-21:34లో అబ్రాహాము ఇతర ప్రజల ప్రతినిధులతో చేసిన తరువాతి సంకర్షణల మీద దృష్టిపెడుతుంది. మరియు 22:1-25:18లోని ఐదవ భాగము అబ్రాహాము వారసులు మరియు అతని మరణమును గూర్చి మాట్లాడుతుంది. ఈ ఐదు దశలు పితరుని జీవితమును సౌష్టవ పద్ధతిలో కనుపరుస్తాయి. అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధనను గూర్చి ప్రస్తావించు మూడవ భాగము అబ్రాహాము జీవితమునకు కేంద్ర భాగముగా వ్యవహరిస్తుంది. రెండవ మరియు నాల్గవ భాగములు ఇతర ప్రజలతో అబ్రాహాము చేసిన సంకర్షణల మీద దృష్టిపెడతాయి కాబట్టి అవి ఒకదానికొకటి అనుసంధానముగా ఉన్నాయి. మొదటి మరియు చివరి భాగములు అబ్రాహాము జీవితము యొక్క ఆరంభము మరియు అంతమును ప్రస్తావిస్తూ, అతని మునుపటి వంశావళిని మరియు భవిష్యత్తులో వచ్చు వంశావళిని తెలియజేస్తాయి కాబట్టి అవి కూడా ఒకదానికొకటి అనుసంధానముగా ఉన్నాయి. అబ్రాహాము జీవితము యొక్క సామాన్య నిర్మాణముతో పాటు, అబ్రాహాము జీవితమును గూర్చి వ్రాయు విషయములో మోషే ఒక ఉద్దేశ్యమును కలిగియున్నాడని మునుపటి పాఠములలో మనము చూశాము. వారు ఐగుప్తును విడచి వాగ్దాన దేశమును స్వాధీనపరచుకొనుటకు ఎలా కొనసాగాలో ఇశ్రాయేలుకు బోధించుటకు మోషే అబ్రాహామును గూర్చి వ్రాశాడు. మరొక మాటలో, అబ్రాహాములో తమ జీవితముల యొక్క చారిత్రిక నేపథ్యములను చూచుట ద్వారా, అబ్రాహాము వృత్తాంతములో అనుసరించవలసిన మరియు తిరస్కరించవలసిన మాదిరులను లేక ఉదాహరణలను కనుగొనుట ద్వారా, మరియు అతని జీవితము వారి జీవితములకు ముందస్తు సూచనగా ఎలా ఉన్నదో వివేచించుట ద్వారా, మోషేను అనుసరించిన ఇశ్రాయేలీయులు దేవుడు తమ పట్ల కలిగియున్న ఉద్దేశ్యమును ఏ విధంగా వెదకాలో చూడగలిగారు. మునుపటి పాఠముల ఈ సమీక్షను మనస్సులో ఉంచుకొని, అబ్రాహాము జీవితము యొక్క ఆధునిక అనువర్తనమును చూచుటకు ఇప్పుడు మనము సిద్ధముగా ఉన్నాము.

## అబ్రాహాము మరియు యేసు

మొదటిగా అబ్రాహాము మరియు యేసుకు మధ్య ఉన్న సంబంధములను చూద్దాము. విచారకరముగా, అనేకసార్లు క్రైస్తవులు అబ్రాహాము జీవితమును సూటిగా ఆధునిక జీవితాలకు అనువర్తించుటకు ప్రయత్నిస్తుంటారు. అబ్రాహామును గూర్చిన వృత్తాంతములను సూటిగా మన జీవితములతో మాట్లాడు నైతిక వృత్తాంతములుగా మనము పరిగణిస్తుంటాము. అయితే క్రైస్తవులముగా, అబ్రాహాముతో మన అనుబంధమునకు ఒక మధ్యవర్తి ఉన్నాడని మనకు తెలుసు; మనము అబ్రాహాము యొక్క విశేషమైన సంతానమైన క్రీస్తు ద్వారా అతనితో చేర్చబడ్డాము కాబట్టే అబ్రాహాము జీవితము మనకు ఔచిత్యమైనదిగా ఉంది. క్రీస్తు మనకు అబ్రాహాముకు మధ్య నిలువబడి ఉన్నాడు. మరియు ఈ కారణము చేత, అబ్రాహామును గూర్చిన బైబిలు వృత్తాంతములను మనము ఎల్లప్పుడూ క్రీస్తు మరియు ఆయన చేసిన కార్యముల వెలుగులో చూడాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పితరునికి మరియు క్రీస్తుకు మధ్య ఉన్న సంబంధములను చూచుటకు, మనము రెండు విషయములను పరిశీలన చేద్దాము. ఒక వైపున, క్రీస్తు అబ్రాహాము యొక్క సంతానమని క్రొత్త నిబంధన బోధించు విధానమును మనము పరిశీలిద్దాము. మరొక వైపు, అబ్రాహాము జీవితములో మనము గుర్తించిన నాలుగు ప్రధానమైన అంశములు అబ్రాహాము యొక్క సంతానముగా క్రీస్తుకు ఏ విధంగా అనువర్తించబడతాయో చూద్దాము. యేసు అబ్రాహాము సంతానమైయున్నాడు అను విషయమును మొదట చూద్దాము.

## అబ్రాహాము సంతానము

చరిత్ర అంతటిలో నివసించిన విశ్వాసులందరికీ — పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు — అబ్రాహాము తండ్రిగా ఉన్నాడు అనుటకు ఒక భావన ఉంది. మనమంతా ఆయన కుటుంబములో సభ్యులము, ఆయన పిల్లలము మరియు వారసులమైయున్నాము. అయితే మనము చూడబోవుచున్నట్లు, అబ్రాహాము యొక్క విశేషమైన సంతానమైన క్రీస్తు ద్వారా మనము ఆయనతో ఐక్యపరచబడ్డాము కాబట్టే మనము ఈ స్థాయిని అనుభవించుచున్నామని క్రొత్త నిబంధన స్పష్టము చేస్తుంది. లేఖనములు ఈ దృక్కోణమును ఏ విధంగా బోధించుచున్నాయో గ్రహించుటకు మనము రెండు విషయములను చూద్దాము: మొదటిగా, "సంతానము" అను అంశము యొక్క ఏకత్వము; రెండవదిగా, అబ్రాహాము యొక్క విశేషమైన సంతానముగా క్రీస్తు అను అంశము.

### ఏకత్వము

అబ్రాహాము సంతానము యొక్క ఏకత్వము మీద బైబిలు దృష్టిని పెట్టు విధానములను గూర్చి మొదట ఆలోచన చేద్దాము. ఈ విషయము మీద దృష్టి పెట్టు అత్యంత ప్రాముఖ్యమైన వాక్యభాగము గలతీ. 3:16. అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> అబ్రాహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టు నీ సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు (గలతీ 3:16).

ఈ వాక్యభాగములో, ఆదికాండములో దేవుడు అబ్రాహామునకు మరియు అతని సంతానమునకు, లేక వారసులకు వాగ్దానములను చేశాడను సత్యమును పౌలు ప్రస్తావిస్తున్నాడు. అయితే దేవుడు అబ్రాహాముతోను, అతని సంతానములతోను — అనగా, అనేకమందితో — వాగ్దానములు చేశాడు అని చెప్పకుండా, అబ్రాహాముతోను మరియు అతని సంతానముతోను, అనగా ఏకైక వ్యక్తియైన క్రీస్తుతోను వాగ్దానము చేశాడు అని చెబుతూ "సంతానము" అను వ్యక్తీకరణము మీద పౌలు విశేషముగా వ్యాఖ్యను చేయుటను గమనించండి.

"సంతానము" అని అనువదించబడిన *జెర* అను హెబ్రీ పదము ఏకవచనమైయున్నదని గుర్తిస్తూ పౌలు ఈ విధంగా వాదించాడు. పౌలు దినములలో అందుబాటులో ఉండిన పాత నిబంధన యొక్క గ్రీకు అనువాదములో ఉపయోగించబడిన *స్పెర్మ* అను గ్రీకు పదము కూడా ఏకవచనమునే ఉపయోగిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇక్కడ పౌలు గుర్తించినట్లు, అబ్రాహాముకు మరియు అతని *సంతానములకు* (అనగా బహువచనము) దేవుడు వాగ్దానము చేయలేదుగాని, *సంతానమునకు,* అనగా ఏకవచనము, చేశాడు.

ఇప్పుడు పైపైన పరిశీలన చేస్తే, పౌలు యొక్క అభిప్రాయము సూటిగా ఉన్నట్లు అనిపిస్తుంది. అబ్రాహాము యొక్క సొత్తు ఇక్కడ ఏకవచనము ఉపయోగించబడింది కాబట్టి కేవలం ఒక సంతానమునకు, లేక ఒక వారసునికి మాత్రమే వచ్చింది అనిపిస్తుంది. "సంతానము" అను మాట యొక్క ఏకత్వమును గూర్చి పౌలు చేసిన వాదన వ్యాఖ్యానకర్తలకు అనేక కష్టములను కలిగించింది. సమస్యను ఈ విధంగా వివరించవచ్చు. "సంతానము" లేక *జెర* అను పదము ఏకవచనము అను మాట వాస్తవమేగాని, అబ్రాహాము జీవిత వృత్తాంతములతో సహా పాత నిబంధనలో అనేకసార్లు, ఏకవచనములో ఉన్న "సంతానము" అను పదమును అర్థములో సమూహిక ఏకవచనముగా, అనగా ఒక గుంపును సంబోధించు ఏకవచనముగా, పరిగణించాలి. హెబ్రీ పదమైన *జెర* లేక "సంతానము" ఆంగ్ల పదమైన "ఆఫ్ స్ప్రింగ్"ను పోలియున్నది. ఈ పదము రూపములో ఏకవచనముగా ఉన్నా, ఇది ఒక సంతానమును లేక "వారసుని" సంబోధించవచ్చు లేక అనేక సంతానములను లేక "వారసులను" కూడా సంబోధించవచ్చు.

ఉదాహరణకు, "సంతానము" లేక *జెర* అను పదము ఆదికాండము 15:13లో ఖచ్చితముగా బహువచనమును సంబోధిస్తుంది. అక్కడ దేవుడు అబ్రాహాముతో పలికిన మాటలను మనము చదువుతాము.

> ఆయన - నీసంతతివారు తమదికాని పరదేశమందు నివసించి ఆ దేశపువారికి దాసులుగా నుందురు, వారు నాలుగు వందల యేండ్లు వీరిని శ్రమ పెట్టుదురు (ఆది. 15:13-14).

ఇక్కడ "సంతతివారు" అను పదము *జెర* అను ఏకవచన హెబ్రీ పదమును అనువదిస్తుంది, కాని ఇక్కడ ఈ పదము అర్థములో మాత్రం స్పష్టముగా బహువచనమైయున్నది. ఈ వచనము సంతానమును గూర్చి బహువచనములో "తమ సొంతవారు" అను విధముగా మాట్లాడుతుంది, మరియు "వారు దాసులుగా ఉండి శ్రమను అనుభవిస్తారు" అను క్రియా పదములు కూడా హెబ్రీలో బహువచనములైయున్నవి.

అవును, "సంతానము" అను పదము యొక్క ఏకవచనము ఆదికాండములో అనేకసార్లు ఒకరి కంటే ఎక్కువ వ్యక్తులను సంబోధించింది అని పౌలుకు తెలుసు. వాస్తవానికి, గలతీ. 3:29లో ఈ మాటలను వ్రాస్తూ పౌలు స్వయంగా సంతానము అను పదమును బహువచనముగా ఉపయోగించాడు.

> మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు (గలతీ. 3:29).

ఈ వచనము యొక్క గ్రీకు అనువాదములో, "మీరు" అను మాట *ఎస్టే* అను పదము యొక్క అనువాదమైయున్నది, మరియు ఇది బహువచనమైయున్నది. "అబ్రాహాము సంతానము" అను మాట *క్లెరోనొమోయ్* లేక "వారసులు" అను పదమునకు పర్యాయపదమైయున్నది, మరియు ఈ పదము కూడా బహువచనమైయున్నది.

దీని వెలుగులో మనము ఒక ప్రశ్నను అడగాలి. "సంతానము" అను పదము యొక్క ఏకవచనమునము ఒక వ్యక్తి కంటే ఎక్కువ మందిని సంబోధిస్తుంది అని పౌలుకు తెలిసియుంటే, దీని ఏకత్వమును పౌలు ఎందుకు ఉద్ఘాటించాడు? పౌలు యొక్క మనస్సులో అబ్రాహాము జీవితమునకు సంబంధించిన ఒక వాక్యభాగము ఖచ్చితముగా ఉండియుంటుంది, అది ఆది. 22:16-18. ఈ వచనములలో, "సంతానము" అను పదము యొక్క అర్థము ఖచ్చితముగా ఏకవచనములో ఉన్నది. ఈ వచనముల యొక్క అక్షరార్థ అనువాదమును వినండి:

> నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్య వెనుకతీయక యీ కార్యము చేసినందున నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను; నీ సంతానము అతని శత్రువుల గవినిని స్వాధీనపరచుకొనును. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానమువలన ఆశీర్వదించబడును నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెననెను (ఆది. 22:16-18, అక్షరార్థ అనువాదము).

విచారకరముగా, అనేక ఆధునిక అనువాదములు ఇక్కడ ఉన్న "సంతానము" అను పదమును సామూహిక ఏకవచనముగా అనువదిస్తుంటాయి. అయితే ఈ వచనము ఇస్సాకు యొక్క బలిని గూర్చిన వృత్తాంతములో భాగమైయున్నదను విషయమును మనము జ్ఞాపకము చేసుకోవాలి. మరియు ఇక్కడ "సంతానము" అను పదము అబ్రాహాము యొక్క వారసులను గూర్చి సాధారణమైన మాటలలో సంబోధించుట లేదుగాని, అబ్రాహాము యొక్క కుమారుడైన ఇస్సాకును సంబోధించుచున్నది. "స్వాధీనపరచుకొందురు" అను క్రియా పదము హెబ్రీ భాషలో ఏకవచనమైయున్నది, మరియు ఈ వాక్యములోని "అతని శత్రువులు" అను సర్వనామము కూడా ఏకవచనముగా ఉన్నది.

తరువాత పాఠములలో మనము చూడబోవుచున్నట్లు, ఆదికాండము 22వ అధ్యాయము మరియు తరువాత అధ్యాయములు శారా కుమారుడైన ఇస్సాకుకు, మరియు అతని ఇతర కుమారులకు, అనగా హాగరు కుమారునికి, మరియు కెతూరా కుమారులకు మధ్య వ్యత్యాసమును తెలియజేస్తాయి. ఇస్సాకు విశేషమైన వాగ్దాన సంతానమైయున్నాడు, మరియు ఇతనిని దేవుడు అబ్రాహాము యొక్క ఏకైక వారసునిగా ఎన్నుకున్నాడు. కాబట్టి, ఇస్సాకు జననమునకు ముందు, ఆదికాండము అబ్రాహాము యొక్క "సంతానము"ను గూర్చి సామూహికముగా, అనగా బహువచనములో "వారసులు"గా మాట్లాడింది, కాని ఇక్కడ ఈ పదము అబ్రాహాము వాగ్దానములను పొందు విశేషమైన ఏకైక వారసునిగా ఇస్సాకు మీద దృష్టిపెడుతుంది.

దీని వెలుగులో అబ్రాహాము యొక్క ఏకైక సంతానమును గూర్చి పౌలు చేసిన ప్రస్తావనను మనము అర్థము చేసుకోవచ్చు. ఆదికాండము 22వ అధ్యాయములో దేవుడు అబ్రాహాముతో వాగ్దానములు చేయలేదుగాని, సూటిగా అతని వారసులందరికీ చేశాడని పౌలు గుర్తించాడు. ఆదికాండము 22:16-18లో "సంతానము" అను పదము యొక్క ఏకత్వము వాగ్దానములు అబ్రాహాము యొక్క విశేషమైన కుమారుడు మరియు వారసుడైన ఇస్సాకుకు ఇవ్వబడినట్లు సూచిస్తున్నాయని అతడు తెలుపుతున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## సంతానముగా క్రీస్తు

అబ్రాహాము సంతానము యొక్క ఏకత్వమును మనస్సులో ఉంచుకొని, క్రీస్తు అబ్రాహాము యొక్క సంతానము అను బోధను ఇప్పుడు మనము చూడాలి. అపొస్తలుడైన పౌలు గలతీ. 3:16లో వ్రాసిన మాటలను మరొకసారి వినండి.

> **అబ్రాహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టు నీ సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు (గలతీ 3:16).**

ఈ వాక్యభాగములో పౌలు అబ్రాహాము యొక్క సంతానము అను మాట ఏకవచనములో ఉన్నదను విషయము మీద మాత్రమే దృష్టిని పెట్టలేదుగాని, అబ్రాహాము యొక్క ఆ ఏకైక సంతానము క్రీస్తు అని కూడా తెలిపాడు. ఇప్పుడు, మనము ఇంతకు ముందు చూసినట్లే, ఆదికాండము యొక్క వాస్తవిక అర్థము విషయములో మోషే వ్రాసిన అబ్రాహాము యొక్క ఏకైక సంతానము శారాకు పుట్టిన విశేషమైన వాగ్దాన పుత్రుడైన ఇస్సాకు అయ్యున్నాడు. అలాంటప్పుడు, అబ్రాహాము యొక్క ఏకైక సంతానము క్రీస్తు అని పౌలు వ్రాసిన మాటలను మనము ఎలా అర్థము చేసుకోవాలి?

దీనిని గూర్చి ఈ విధంగా ఆలోచన చెయ్యండి. అబ్రాహాము యొక్క స్వాస్థ్యము వారసులకు చెందిన కుటుంబ స్వాస్థ్యమైయున్నది. అయితే లేఖనము యొక్క చరిత్రలోని అనేక ప్రాముఖ్యమైన స్థలములలో, అబ్రాహాము యొక్క స్వాస్థ్యమును పొందుకొని, ఇతరులకు పంచిపెట్టిన విశేషమైన వారసులుగా ఉండుటకు దేవుడు కొంతమంది కీలకమైన ప్రజలను ఎన్నుకున్నాడు. ఇస్సాకు విషయములో, అబ్రాహాము యొక్క ఇతర కుమారులతో పోల్చితే అతడు ఆ విశేషమైన సంతానమైయున్నాడు. ఇస్సాకుకు యాకోబు మరియు ఏశావు ఇద్దరు కుమారులు కలిగినప్పుడు, అబ్రాహాము యొక్క విశేషమైన సంతానముగా ఉండుటకు దేవుడు యాకోబును ఎన్నుకొని, ఏశావును అతని వారసులను తొలగించాడు. యాకోబులో నుండి ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రములు వచ్చాయి. అయితే ఇశ్రాయేలు యొక్క గోత్రములలో కూడా అనేకమంది అబ్రాహాము యొక్క విశేషమైన వారసులుగా గుర్తించబడ్డారు, ఉదాహరణకు, ప్రజలు ఐగుప్తు నుండి వాగ్దాన దేశమునకు ప్రయాణము చేయుచుండగా మోషే దేవుని ప్రజలకు నాయకునిగాను మధ్యవర్తిగాను ఉన్నాడు. తరువాత, ఇశ్రాయేలు సంపూర్ణముగా ఒక సామ్రాజ్యమైనప్పుడు, అబ్రాహాము యొక్క స్వాస్థ్యమునకు మధ్యవర్తులుగా దావీదు మరియు అతని కుమారులు వ్యవహరించారు.

దావీదు మరియు అతని కుమారులు కలిగియుండిన ఈ విశేషమైన పాత్ర అబ్రాహాము యొక్క అంతిమ గొప్ప సంతానముగా క్రీస్తును సంబోధించునట్లు పౌలును పురికొల్పింది, ఎందుకంటే యేసు దావీదు సింహాసనమునకు తగిన వారసునిగా ఉన్నాడు. ఆయన ప్రజలకు శాశ్వతమైన రాజుగా ఉండుటకు యేసు దేవుని ద్వారా ఏర్పరచుకొనబడ్డాడు. ఆయన అబ్రాహాము యొక్క గొప్ప రాజరిక సంతానముగా, అనగా మెస్సీయగా ఉన్నాడు. మరియు ఈ విధంగా, క్రీస్తు ద్వారా మాత్రమే మిగిలినవారంతా అబ్రాహాము యొక్క స్వాస్థ్యములో పాలుపంచుకొనవచ్చు. క్రీస్తుకు దూరమైన ఏ ఒక్కరు కూడా అబ్రాహాము యొక్క వాగ్దానములను పొందుకోలేరు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కాబట్టి, అబ్రాహాముతో అనుబంధములో యేసును మనము ఈ విధంగా క్రోడీకరించవచ్చు. క్రైస్తవ దృష్టికోణములో, యేసు అబ్రాహాము యొక్క విశేషమైన, అంతిమ సంతానమైయున్నాడు. మరియు క్రైస్తవులుగా అబ్రాహాము జీవితమును ఆధునిక లోకమునకు అనువర్తించాలని మనము కోరినప్పుడు, క్రీస్తు తన రాజ్యమును ఆరంభించుచుండగా, ఆయన తన రాజ్యమును నిర్మించుట కొనసాగించుచుండగా, మరియు ఆయన తన రాజ్యమును నెరవేర్పులోనికి తెచ్చుచుండగా అబ్రాహాము యొక్క గొప్ప ఆశీర్వాదములు క్రీస్తుకు ఇవ్వబడినవను విషయము అబ్రాహాము మరియు మన లోకమునకు మధ్య ఉన్న సంబంధమైయున్నదని మనము ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకోవాలి.

క్రీస్తు అబ్రాహాము యొక్క స్వాస్థ్యమును పొందుకొని మూడు ప్రధానమైన దశలలో వాటిని పంచుతాడని క్రొత్త నిబంధన బోధిస్తుంది. మొదటి, క్రీస్తు యొక్క మొదటి రాకడలో సంభవించిన రాజ్యము యొక్క ఆరంభములో; రెండవది, ఆయన మొదటి రాకడ నుండి ఆయన రెండవ రాకడ ముందు వరకు చరిత్రయందంతట వ్యాపించిన ఆయన రాజ్యము యొక్క కొనసాగింపులో; మరియు మూడవదిగా, ఆయన మహిమకరమైన రెండవ రాకడలో ఆయన రాజ్యము యొక్క నెరవేర్పులో. తండ్రియైన దేవుని యొక్క కుడిపార్శ్వమందు కూర్చొని ఆయన సమస్తమును పాలించుచుండగా ఆయన అబ్రాహాము యొక్క స్వాస్థ్యమును పొందుకొని, దానిని పంచుట కొనసాగించుచున్నాడు. మరియు ఒక దినమందు ఆయన మహిమలో తిరిగివచ్చినప్పుడు అబ్రాహాము యొక్క స్వాస్థ్యమును పూర్తిగా పొందుకొని పూర్తిగా పంచుతాడు.

ఒక మాటలో, గలతీ 3:16లో ఒక క్లిష్టమైన వేదాంతశాస్త్ర దృక్పధమును కొన్ని మాటలలోనే పౌలు టూకీగా చెప్పిన విషయమును గ్రహించుట చాలా అవసరము. అబ్రాహాముకు మరియు అతని ఏకైక సంతానమునకు వాగ్దానము ఇవ్వబడింది అని చెప్పి, తరువాత ఆ సంతానము క్రీస్తు అని పౌలు చెప్పినప్పుడు, ఆదికాండములోని "సంతానము" అను పదము సూటిగా యేసును సంబోధిస్తుంది అని అతడు చెప్పుటలేదు. బదులుగా, ఇస్సాకు మరియు క్రీస్తుకు మధ్య ఉన్న ప్రతీకవాదమును గూర్చి సంక్షిప్త పదములలో పౌలు మాట్లాడాడు. ఈ విషయమును మనము ఈ విధంగా వివరించవచ్చు: తన తరములో ఇస్సాకు అబ్రాహాము యొక్క విశేషమైన వారసునిగా ఉన్నట్లే, క్రొత్త నిబంధన యుగములో క్రీస్తు అబ్రాహాము యొక్క గొప్ప కుమారునిగాను విశేషమైన వారసునిగాను ఉన్నాడు.

## ముఖ్య అంశములు

అబ్రాహాము సంతానముగా క్రీస్తు యొక్క ప్రాముఖ్యతను మరింత సంపూర్ణముగా చూచుటకు, అబ్రాహామును గూర్చిన వృత్తాంతములలో మనము చూసిన నాలుగు ముఖ్య అంశముల దృష్ట్యా ఈ విషయములను విశదపరచుట సహాయకరముగా ఉంటుంది. ఆదికాండములోని ఈ అధ్యాయములలో మనము నాలుగు ముఖ్య అంశములను చూసిన విషయము మీకు జ్ఞాపకముండియుంటుంది: దేవుని కృప, అబ్రాహాము చూపిన స్వామిభక్తి, అబ్రాహాముకు దేవుడిచ్చిన ఆశీర్వాదములు, అబ్రాహాము ద్వారా దేవుడిచ్చిన ఆశీర్వాదములు. అబ్రాహాము మరియు క్రీస్తు మధ్య ఉన్న సంబంధముల వెలుగులో ఈ అంశములను మనము ఎలా అర్థము చేసుకోవాలి?



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## దేవుని కృప

మొదటిగా, అబ్రాహాము జీవితములో దేవుడు కృపను సమృద్ధిగా అనుగ్రహించాడని మనము చూశాము. అవును, అబ్రాహాము పాపి కాబట్టి అతనికి కూడా వ్యక్తిగత కృప అవసరమైయుండెను, కాని దీనిని మించి, అబ్రాహాము పట్ల దేవుడు చూపిన కృప దేవుని దయకు వ్యక్తీకరణగా కూడా ఉన్నది. అబ్రాహాముతో అనుబంధమును నిర్మించుకొనుట ద్వారా, వాస్తవానికి సర్వలోకము యొక్క విమోచనను దేవుడు ముందుకు కొనసాగించాడు.

అబ్రాహాము జీవితములో దేవుడు ఎంత దయను చూపినప్పటికీ, పితరుని పట్ల దేవుడు చూపిన దయ క్రీస్తులో దేవుడు కనుపరచిన దయకు ఒక ఛాయాగా మాత్రమే ఉన్నదని క్రైస్తవులముగా మనము నమ్ముతాము. అవును, క్రీస్తు స్వయంగా ఏ పాపము లేనివాడు కాబట్టి ఆయన తన కొరకు రక్షించు కృపను పొందుకోలేదు, కాని అబ్రాహాము సంతానముగా క్రీస్తు యొక్క రాక లోకములో దేవుని కృపను కనుపరచు గొప్ప కార్యముగా ఉన్నది.

క్రీస్తు యొక్క మొదటి రాకడలో అనగా రాజ్యము యొక్క ఆరంభములో దేవుడు కృపను సమృద్ధిగా కనుపరచాడు. ఆయన జీవితము, మరణము, పునరుత్థానము, మరియు ఆరోహణము మరియు పరిశుద్ధాత్మ కుమ్మరింపు దేవుని కృప యొక్క అమోఘమైన వ్యక్తీకరణములుగా ఉన్నాయి. ఇప్పుడు పరలోకములో క్రీస్తు పరిపాలించుచుండగా, రాజ్యము యొక్క కొనసాగింపులో దేవుడు మరింత కృపను కనుపరచుచున్నాడు. రక్షణ లోకమంతా వ్యాపించుచుండగా, క్రీస్తులో బయలుపరచబడిన దయను దేవుడు చరిత్రలో లోకము చూచుచున్న స్పష్టమైన మార్పు ద్వారా కనుపరచుచున్నాడు. మరియు క్రీస్తు తిరిగివచ్చినప్పుడు, రాజ్యము యొక్క నెరవేర్పు లెక్కింపజాలని కృపను తీసుకొనివస్తుంది. క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిని తెస్తాడు. క్రీస్తు అనుచరులముగా, అబ్రాహాము వృత్తాంతములలో దేవుడు దయను చూపిన సందర్భమును మనము చూసిన ప్రతిసారి, క్రీస్తులో ఆయన రాజ్యము యొక్క ఈ మూడు దశలలో దేవుడు బయలుపరచిన కనికరము తట్టు మన మనస్సులు మరియు హృదయములు త్రిప్పబడాలి.

## అబ్రాహాము చూపిన స్వామిభక్తి

రెండవదిగా, అబ్రాహాము జీవితమును గూర్చి తెలియజేయుటలో మోషే ఉపయోగించిన రెండవ ప్రాముఖ్యమైన అంశము అబ్రాహాము దేవుని పట్ల చూపిన స్వామిభక్తి. ఆరంభములో, వాగ్దాన దేశమునకు ప్రవాసముగా వెళ్లు బాధ్యతను అబ్రాహాము నెరవేర్చాలని దేవుడు కోరాడు. అయితే అబ్రాహాము జీవిత కాలమంతటిలో దేవుడు అబ్రాహాము నుండి అనేక విషయములను కోరాడు. అబ్రాహాము ఎదుర్కొనిన బాధ్యతలను గూర్చి క్రైస్తవులముగా మనము చదివినప్పుడు, మన మనస్సులు మరియు హృదయములు అబ్రాహాము సంతానమైన క్రీస్తు వైపుకు మరియు ఆయన పరలోకమందున్న తండ్రి పట్ల చూపిన స్వామిభక్తి వైపుకు మళ్లాలి.

అవును, రాజ్యము యొక్క మూడు దశలలోనూ క్రీస్తు తండ్రికి స్వామిభక్తిని కనుపరచాడు. రాజ్యము యొక్క ఆరంభములో, స్వామిభక్తి చూపాలని దేవుడు నియమించిన షరతులను క్రీస్తు స్వయంగా ఉన్నవి ఉన్నట్లుగాను నమ్మకముగాను పాటించినట్లు నిర్ధారణ అయ్యింది. అబ్రాహాము అనేక విధాలుగా దేవుని పట్ల స్వామిభక్తిని చూపియుండినప్పటికీ, క్రీస్తు తన జీవితము యొక్క ప్రతి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

క్షణములోను సంపూర్ణమైన నమ్మకత్వమును చూపాడు. అంతేగాక, రాజ్యము యొక్క కొనసాగింపులో సమస్తమునకు రాజుగా క్రీస్తు తన పరలోక తండ్రికి నమ్మకముగాను, స్వామిభక్తి గలవానిగాను ఉన్నాడు. సువార్తను వ్యాప్తి చేయుట ద్వారా మరియు ప్రజలను విమోచించుట ద్వారా దేవుని ఉద్దేశ్యములను సక్రమముగా నెరవేర్చుతు ఆయన సమస్తమును పాలించుచున్నాడు.

చివరిగా, రాజ్యము యొక్క నెరవేర్పులో క్రీస్తు తిరిగివచ్చునప్పుడు, ఆయన భూలోకములో జీవించినప్పుడు ఆరంభించిన నీతి కార్యములను ఆయన పూర్తి చేస్తాడు. ఆయన దేవుని విరోధులందరినీ నాశనము చేసి, తన తండ్రి మహిమ కొరకు సమస్తమును క్రొత్తగా చేస్తాడు. కాబట్టి, అబ్రాహాము దేవుని పట్ల చూపిన స్వామిభక్తిని గూర్చిన అంశమును మనము చూసిన ప్రతిసారి, వాటిని అబ్రాహాము సంతానమైన క్రీస్తుకు అనుసంధానపరచుట ద్వారా మాత్రమే ఆధునిక లోకమునకు వాటిని మనము సరిగా అనువర్తించగలము అని క్రైస్తవులముగా మనము ఎరిగియున్నాము.

## అబ్రాహామునకు ఆశీర్వాదములు

మూడవదిగా, క్రైస్తవులముగా మనము దేవుని కృప మరియు మానవ స్వామిభక్తి అను అంశములను మాత్రమే నేడు క్రీస్తుకు అనువర్తించుటకు ప్రయత్నించుటలేదుగాని, అబ్రాహాము జీవితము యొక్క మూడవ ముఖ్య అంశమును గూర్చి కూడా మనము ఆసక్తిని కలిగియున్నాము: అబ్రాహామునకు దేవుడిచ్చిన ఆశీర్వాదములు.

ఇశ్రాయేలు గొప్ప జనాంగమవుతుంది అని, వాగ్దాన భూమిలో దేశమునకు ఐశ్వర్యము కలుగుతుందని, అబ్రాహాముకు మరియు ఇశ్రాయేలుకు గొప్ప పేరు, ప్రపంచ ఖ్యాతి కలుగుతాయని దేవుడు అబ్రాహాముకు చెప్పాడు.

ఇప్పుడు, క్రైస్తవులముగా మరొకసారి అబ్రాహాము సంతానమైన క్రీస్తుకు దేవుడిచ్చిన ఆశీర్వాదముల వైపుకు మన మనస్సులు మరొకసారి మళ్లించబడాలి. ఆయన మొదటి రాకడలో, క్రీస్తు మృతులలో నుండి లేపబడ్డాడు మరియు భూమ్యాకాశములలో సర్వాధికారమును పొందుకున్నాడు; మరియు యేసు నామము కంటే ఉన్నతమైన నామము భూమి మీదగాని, ఆకాశము మీదగాని లేదు. రాజ్యము యొక్క కొనసాగింపులో కూడా యేసు సమృద్ధియైన ఆశీర్వాదములను ఆస్వాదించుచున్నాడు. దేవుని చిత్త ప్రకారము లోకమును పాలించుచుండగా ఆయన తన కొరకు మరింత మహిమను పొందుకుంటాడు. అయితే క్రీస్తు మహిమలో తిరిగివచ్చినప్పుడు నెరవేర్పులో ఆయన ఈ ఆశీర్వాదములను లెక్కకు మించిన విధముగా ఆస్వాదిస్తాడు. ఆయన అందరి కంటే ఉన్నతముగా హెచ్చించబడతాడు మరియు అబ్రాహాము యొక్క గొప్ప కుమారుడైన ఆయన ఎదుట ప్రతి మోకాలు వంగుతుంది. కాబట్టి అబ్రాహాము దేవుని ఆశీర్వాదమును పొందుకొనుటను మనము చూసిన ప్రతిసారి, అబ్రాహాము వాగ్దానములను పొందుకొనియున్న మరియు దేవుని ఆశీర్వాదములను మరి ఎక్కువగా ఆస్వాదించుచున్న క్రీస్తు తట్టు మన కన్నులు తిరగాలి.

## అబ్రాహాము ద్వారా ఆశీర్వాదములు

చివరిగా, అబ్రాహాము జీవితములో మనము చూచు నాల్గవ ముఖ్య అంశము ఏమనగా అబ్రాహాము ద్వారా ఇతరులకు కలుగు ఆశీర్వాదములు. ఆశీర్వాదములు మరియు శాపముల ప్రక్రియను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అనుసరించి, అబ్రాహాము ద్వారా భూమి మీద ఉన్న జనాంగములన్ని దీవించబడతాయని దేవుడు సెలవిచ్చాడు. క్రొత్త నిబంధనలో ఈ అద్భుతమైన వాగ్దానము మీద విశేషమైన ఆసక్తి పెట్టబడినది. రోమా 4:13లో అబ్రాహాముకు ఇవ్వబడిన ఈ వాగ్దానమును పౌలు సంబోధించిన విధానమును వినండి. అక్కడ అతడు ఇలా అంటాడు,

> అతడు లోకమునకు వారసుడగునను వాగ్దానము అబ్రాహామునకైనను అతని సంతానమునకైనను ధర్మశాస్త్ర మూలముగా కలుగలేదుగాని విశ్వాసమువలనైన నీతి మూలముగానే కలిగెను (రోమా. 4:13).

అబ్రాహాము దేశములన్నిటికీ దీవెనగా ఉంటాడని దేవుడు అతనికి వాగ్దానము చేసినప్పుడు, అబ్రాహాము దేశములన్నిటిని స్వాధీనపరచుకొనుట ద్వార మరియు లోకమంతటికి దేవుని రాజ్యమును ప్రకటించుట ద్వారా ఇది జరుగుతుందని ఆయన వాగ్దానము చేసిన విషయమును గమనించండి. అబ్రాహాము మరియు అతని సంతతివారు లోకమునకు వారసులుగా ఉన్నారు, మరియు దేశములన్నీ అతని నాయకత్వము క్రింద ఉన్నాయి. భూమియంతటిని లోపరచుకొనమని ఆదాము హవ్వలకు ఆదియందు ఆజ్ఞ ఇవ్వబడినట్లే, ప్రతి దేశములో ఉన్న కుటుంబములన్నిటికీ దేవుని ఆశీర్వాదములను పంచుట ద్వారా అబ్రాహాము మరియు అతని సంతతివారు భూమినంతటిని స్వాధీనపరచుకుంటారని దేవుడు వాగ్దానం చేశాడు.

ఇప్పుడు, అబ్రాహాము ఆశీర్వాదములు ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తిచెందు ఈ చివరి అంశము క్రీస్తుకు కూడా వర్తిస్తుంది, ఎందుకంటే ఆయన అబ్రాహాము సంతానమైయున్నాడు మరియు అబ్రాహాము వాగ్దానములకు వారసుడైయున్నాడు. రాజ్యము యొక్క ఆరంభములో, ఇశ్రాయేలు దేశములో నుండి దేవుడు నమ్మకమైన ప్రజలను పిలిచాడు. అయితే ఆయన మరణములో నుండి తిరిగిలేచి తన పరలోక సింహాసనము మీదికి ఆరోహణమైనప్పుడు, ఆయన భూమియంతటికి రాజుగా హెచ్చించబడ్డాడు మరియు ఇశ్రాయేలు యొక్క ఆశీర్వాదములను దేశములన్నిటికీ వ్యాపింపజేయమని తన నమ్మకమైన శేషమునకు ఆజ్ఞ ఇచ్చాడు. రాజ్యము యొక్క కొనసాగింపులో, సువార్త మూలముగా దేశములన్నిటి మీద క్రీస్తు యొక్క రాజత్వ వ్యాప్తి సమస్త దేశములను దీవించుటకు అబ్రాహామునకు ఇవ్వబడిన వాగ్దానమునకు నెరవేర్పుగా ఉన్నది. రాజ్యము యొక్క నెరవేర్పులో క్రీస్తు తిరిగివచ్చునప్పుడు, దేవుని ఆశీర్వాదములను ఆయన భూమి మీద ఉన్న దేశములన్నిటి మీదికి వ్యాపింపజేస్తాడు. ప్రకటన 22:1-2లో మనము ఈ క్రింది మాటలు చదువుతాము:

> మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజలముల నది దేవునియొక్కయు గొఱ్ఱపిల్లయొక్కయు సింహాసనమునొద్దనుండి ఆ పట్టణపు రాజవీధి మధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షముండెను; అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును (ప్రకటన 22:1-2).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అబ్రాహాము దేశములన్నిటికీ ఆశీర్వాదముగా ఉంటాడను వాగ్దానము క్రీస్తు రాజ్యము యొక్క ఆరంభము, కొనసాగింపు మరియు నేరవేర్పులో తుదకు నెరవేర్చబడుతుంది.

కాబట్టి, దీనిని మనము ఈ విధముగా క్రోడీకరించవచ్చు. అబ్రాహాము జీవితమును మన లోకమునకు సరియైన పద్ధతిలో ఆధునికముగా అనువర్తించుటకు అబ్రాహాము సంతానముగా క్రీస్తు యొక్క పాత్రను గుర్తించుట చాలా అవసరమైయున్నది. అబ్రాహాము యొక్క విశేషమైన సంతానముగా, అబ్రాహాము జీవితములో మనము ఎదుర్కొను అంశములను నెరవేర్చువాడు లేక పూర్తి చేయువాడు క్రీస్తు మాత్రమే. దేవుని కనికరము క్రీస్తులో కనుపరచబడింది; నిజమైన మరియు పరిపూర్ణమైన స్వామిభక్తి క్రీస్తులో ఉన్నది; అబ్రాహాముకు వాగ్దానము చేయబడిన ఆశీర్వాదములన్నిటిని క్రీస్తు పొందుకుంటాడు, మరియు క్రీస్తులో అబ్రాహాము యొక్క ఘనమైన ఆశీర్వాదములు భూదిగంతముల వరకు వ్యాపించుటను మనము చూస్తాము. ఆధునిక అనువర్తనను గూర్చి మనము ఇంకా ఏమి చెప్పినా, అబ్రాహాము మరియు యేసుకు మధ్య ఉన్న ఈ సంబంధములను మనము జ్ఞాపకము చేసుకొనుట మాత్రం చాలా ప్రాముఖ్యమైయున్నది.

అబ్రాహాము మరియు యేసుకు మధ్య ఉన్న అనుబంధము అబ్రాహాము వృత్తాంతములకు మరియు నేటి లోకమునకు మధ్య ఒక ప్రాముఖ్యమైన సంబంధమును రూపొందిస్తుంది అని మనము చూశాము కాబట్టి, ఆధునిక అనువర్తనలోని రెండవ విషయమైన, ఇశ్రాయేలు మరియు సంఘమునకు మధ్య ఉన్న సంబంధమును ఇప్పుడు మనము పరిశీలించాలి.

## ఇశ్రాయేలు మరియు సంఘము

అబ్రాహాము జీవిత కథనమును మోషే మొట్టమొదటిసారి రచించినప్పుడు, ఐగుప్తును మరచి వాగ్దాన దేశమును స్వాధీనపరచుకొనునట్లు ఇశ్రాయేలు ప్రజలను ప్రోత్సహించుటకు వీటిని వ్రాశాడని మనము ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకోవాలి. అబ్రాహాము జీవితములోని ఈ దర్శనము యొక్క చారిత్రిక నేపథ్యమును వారు కనుగొనవలసియుండెను; అబ్రాహాము జీవిత వృత్తాంతములలో అనుసరించుటకు మరియు తిరస్కరించుటకు ఉదాహరణలను కనుగొనుట ద్వారా వారు దీనిని నెరవేర్చవలసియుండెను; అంతేగాక వారి అనుభవముల యొక్క ముందస్తు సూచనలను వారు అబ్రాహాము జీవితములో చూడవలసియుండెను. ఈ కారణము చేత, అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు ఆధునిక లోకమునకు ఎలా అనువర్తించబడగలవో మనము చూడాలంటే, మోషేను వెంబడించిన ఇశ్రాయేలు దేశమునకు మరియు నేటి క్రైస్తవ సంఘమునకు మధ్య ఉన్న సంబంధములను గూర్చి క్రొత్త నిబంధన బోధించుచున్న విషయమును మనము పరిగణలోనికి తీసుకోవాలి.

ఇశ్రాయేలు మరియు సంఘమునకు మధ్య ఉన్న ఈ అనుబంధమును విశదపరచుటకు, మునుపటి చర్చకు సమాంతరముగా ఉన్న రెండు అంశములను మనము పరిశీలన చేద్దాము. మొదటిగా, ఇశ్రాయేలు దేశము మరియు క్రీస్తు సంఘమునకు అనువర్తించబడు విధముగా అబ్రాహాము సంతానము అను అంశమును మరింత పరిశీలిద్దాము. రెండవదిగా, అబ్రాహాము సంతానము అను అంశము అబ్రాహాము జీవిత వృత్తాంతములలోని నాలుగు ముఖ్య అంశములలో ఏ విధంగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వ్యక్తపరచబడినదో చూద్దాము. అబ్రాహాము సంతానముగా ఇశ్రాయేలు మరియు సంఘము అను విషయమును మొదట చూద్దాము.

## అబ్రాహాము సంతానము

అబ్రాహాము సంతానముగా ఇశ్రాయేలు మరియు సంఘమునకు మధ్య ఉన్న సంబంధములను చూచుటకు మనము నాలుగు విషయములను క్లుప్తంగా పరిశీలన చేద్దాము. మొదటిగా, అబ్రాహాము సంతానము యొక్క సంఖ్యాపరమైన వైశాల్యమును మనము చూద్దాము. రెండవదిగా, సంతానము యొక్క జాతిపరమైన గుర్తింపును పరిశీలిద్దాము. మూడవదిగా, అబ్రాహాము సంతానము యొక్క ఆత్మీయ స్వభావమును చూద్దాము. మరియు నాల్గవదిగా, అబ్రాహాము సంతానము యొక్క చారిత్రిక పరిస్థితిని చూద్దాము. అబ్రాహాము సంతానము యొక్క సంఖ్యాపరమైన వైశాల్యమును మొదట చూద్దాము.

### సంఖ్యాపరమైన వైశాల్యము

మనము ఇంతకు ముందే చూసినట్లు, "అబ్రాహాము సంతానము" అను పదము, ఆ సందర్భములో ఒక విశేషమైన వ్యక్తిని అనగా ఇస్సాకును సంబోధించింది అని ఆదికాండము గ్రంథము స్పష్టము చేస్తుంది, మరియు అబ్రాహాము మరియు క్రీస్తు మధ్య సంబంధమును స్థాపించుటకు క్రొత్త నిబంధన దీని మీద ఆధారపడుతుంది. అబ్రాహాము సంతానమును గూర్చిన బైబిలు అభిప్రాయములోని మరొక లక్షణమును చూచుటకు మన దృష్టిని మనము విశాలపరచుకోవాలి. అబ్రాహాము వృత్తాంతములలో కేవలం ఇస్సాకు మాత్రమే అబ్రాహాము సంతానము లేక వారసుడు అని పిలువబడలేదు. ఇస్సాకు అబ్రాహాము యొక్క స్వాస్థ్యమును కేవలం తన కొరకు మాత్రమే పొందుకోలేదు. అనేకమంది అబ్రాహాము వారసులుగా ఉండు స్థాయిని అనుభవించుటకు అతడు ఒక మాధ్యమముగా ఉన్నాడు. ఈ కారణం చేత, ఇశ్రాయేలు దేశము అబ్రాహాము యొక్క సంతానమైయున్నదని మోషే మరలా మరలా మాట్లాడాడు. ఇంచుమించు ఇదే విధముగా, అబ్రాహాము యొక్క వృత్తాంతములను మనము ఆధునిక లోకమునకు అనువర్తించినప్పుడు, క్రొత్త నిబంధనలో క్రీస్తు అబ్రాహాము యొక్క అత్యున్నతమైన సంతానముగా ఉన్నాడని జ్ఞాపకముంచుకొనుట అవసరమేగాని, క్రైస్తవ సంఘము కూడా అబ్రాహాము యొక్క సంతానమైయున్నదన్న విషయమును మనము జ్ఞాపకముంచుకోవాలి. గలతీ. 3:29లో పౌలు సెలవిచ్చినట్లు,

> మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు (గలతీ. 3:29).

ఈ వాక్యభాగములో పౌలు స్పష్టము చేసినట్లు, మనము క్రీస్తుతో ఐక్యపరచబడ్డాము కాబట్టి మనము అబ్రాహాముతో సంబంధం కలిగియున్నాము. పాత నిబంధనలోని ఇశ్రాయేలు దేశము వలె మనము కూడా అబ్రాహాము యొక్క సంతానమైయున్నాము. ఈ కారణం చేత, అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు కేవలం క్రీస్తుకు మాత్రమే వర్తించవుగాని, క్రీస్తులో అబ్రాహాముతో గుర్తించబడు అబ్రాహాము పిల్లలందరికి ఇవి వర్తిస్తాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## జాతిపరమైన గుర్తింపు

పాత నిబంధనలో ఇశ్రాయేలు అబ్రాహాము యొక్క సంతానము మరియు నేడు క్రైస్తవ సంఘము అబ్రాహాము సంతానమైయున్నది అను వాస్తవమును గూర్చి మాత్రమేగాక, రెండు నిబంధనలలోను అబ్రాహాము సంతానము యొక్క జాతిపరమైన గుర్తింపును గూర్చి కూడా మనము వ్యాఖ్యానించాలి. మనము ఇంతకు ముందు చూసినట్లు, అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు మొదటిగా మోషేను అనుసరించిన ఇశ్రాయేలు దేశము కొరకు వ్రాయబడినవి. వాస్తవిక శ్రోతలలో ఎక్కువశాతం అబ్రాహాము యొక్క శారీరిక వారసులైన యూదుల జాతివారు ఉండినప్పటికీ, వాస్తవిక శ్రోతలు అందరు కేవలం యూదులు మాత్రమే అని ఆలోచించుట పొరపాటు అవుతుంది. మోషేను అనుసరించిన ప్రజలలో ఎక్కువమంది యూదులు మరియు ఇశ్రాయేలులోనికి దత్తతు తీసుకొనబడిన అన్యులు ఉండేవారు. ఫలితంగా, అనేక సందర్భాలలో, ఆదికాండము యొక్క వాస్తవిక శ్రోతలు యూదులు మాత్రమే కాదని లేఖనములు స్పష్టము చేస్తాయి.

ఉదాహరణకు, మోషేను అనుసరించిన ప్రజలు నిర్గమకాండము 12:38లో వర్ణించబడిన విధానమును వినండి:

> అనేకులైన అన్యజనుల సమూహమును, గొర్రెలు ఎద్దులు మొదలైన పశువుల గొప్పమందయును వాటితోకూడ బయలుదేరెను (నిర్గమ. 12:38).

ఇక్కడ ఇశ్రాయేలీయులతో పాటు “అనేకులైన అన్యజనులు” కూడా ఉన్నారని గుర్తించండి. ఈ సమూహములో ఇశ్రాయేలుతో చేర్చబడి వారితో కలిసి ఐగుప్తును విడిచిన ప్రజలున్నారు. ఈ సమూహము లేఖనములో అనేక సందర్భాలలో ప్రస్తావించబడింది. అదే విధముగా, తరువాత తరములలో రాహాబు మరియు రూతు వంటి సుపరిచితమైన అన్యులు ఇశ్రాయేలులో చేర్చబడ్డారని పాత నిబంధనలోని తరువాత భాగములు బయలుపరుస్తాయి, మరియు మొదటి దినవృత్తాంతములు 1-9 అధ్యాయములలో ఉన్న వంశావళులు దేవుని ప్రజల మధ్యలో అన్యులను కూడా చేర్చుతాయి.

కాబట్టి మోషే అబ్రాహాము వృత్తాంతములను వాస్తవముగా వ్రాసిన అబ్రాహాము సంతానము జాతిపరముగా మిశ్రమమైనదిగా ఉన్నది. దానిలో అబ్రాహాము యొక్క శారీరిక వారసులు మరియు ఇశ్రాయేలు కుటుంబములోనికి దత్తతు తీసుకొనబడిన అన్యులు కూడా ఉండేవారు. అబ్రాహాము వృత్తాంతముల ద్వారా ఈ రెండు గుంపులు వాగ్దాన దేశములో తమ భవిష్యత్తును గూర్చి నేర్చుకున్నారు.

ఇంచుమించు ఇదే విధంగా, నేడు క్రైస్తవ సంఘము కూడా జాతిపరముగా మిశ్రమమైనదిగా ఉన్నది. దానిలో క్రీస్తును ప్రభువుగా అంగీకరించు యూదులు, మరియు క్రీస్తును ప్రభువుగా అంగీకరించుట ద్వారా అబ్రాహాము కుటుంబములోనికి దత్తతు తీసుకొనబడిన అన్యులు కూడా ఉన్నారు. ఇప్పుడు, ఖచ్చితముగా, నెరవేర్పు పొందిన యూదుల కంటే ఎక్కువమంది అన్యులను క్రొత్త నిబంధన సంఘము దత్తతు తీసుకున్నదని చరిత్ర సాక్ష్యమిస్తుంది, కాని అబ్రాహాము సంతానము యొక్క జాతిపరమైన భిన్నత్వము పాత నిబంధనలో ఉన్న విధముగానే నేడు కూడా వాస్తవమైయున్నది. కాబట్టి, అబ్రాహాము వృత్తాంతములు మొదట యూదులకు మరియు అబ్రాహాము సంతానముగా ఎంచబడిన అన్యులకు ఇవ్వబడిన విధముగానే, లోకమందంతటా ఉన్న సంఘములో సభ్యులైయుండుట

వలన అబ్రాహాము సంతానముగా గుర్తించబడు నేటి యూదులకు మరియు అన్యజనులకు కూడా అబ్రాహాము వృత్తాంతములను మనము అన్వయించాలి.

ఆధునిక అనువర్తనములో ఇది చాలా ప్రాముఖ్యమైన విషయమైయున్నది ఎందుకంటే అబ్రాహాముకు ఇవ్వబడిన వాగ్దానములు నేడు కేవలం యూదుల జాతికి మాత్రమే అనువర్తించబడాలనే అబద్ధ బోధను చాలామంది క్రైస్తవులు సమర్థిస్తుంటారు. ఈ అభిప్రాయం ప్రకారం, అన్యులైన విశ్వాసుల కొరకు దేవుడు వేరొక ప్రణాళిక కలిగియున్నాడు. అక్కడక్కడ కొన్ని ఆత్మీయ నియమాలు తప్ప, అన్యులైన విశ్వాసులు అబ్రాహామునకు ఇవ్వబడిన వాగ్దానములకు వారసులు కారు. ఈ అభిప్రాయము ఎంత ప్రఖ్యాతిగాంచినదిగా అనిపించినా, అబ్రాహాము యొక్క సంతానము మోషే దినములలో జాతిపరముగా భిన్నమైనదిగా ఉండేది, మరియు నేడు కూడా అబ్రాహాము సంతానము జాతిపరముగా భిన్నమైనదిగానే కొనసాగుతుంది. అతనిని వెంబడించిన దేశమునకు మోషే బోధించిన విషయములే నేడు ఆ దేశము యొక్క కొనసాగింపుగా ఉన్న యేసు క్రీస్తు యొక్క సంఘమునకు కూడా అనువర్తించబడతాయి.

## ఆత్మీయ స్వభావము

మూడవదిగా, అబ్రాహాము జీవితము యొక్క ఆధునిక అనువర్తనము అబ్రాహాము సంతానముగా ఇశ్రాయేలు మరియు సంఘము యొక్క ఆత్మీయ స్వభావమును కూడా పరిగణలోనికి తీసుకోవాలి. మనము ఇంతకు ముందు చూసినట్లు, దృశ్యమైన ఇశ్రాయేలు దేశమును అబ్రాహాము సంతానముగా, అబ్రాహాము యొక్క సామూహిక సంతానముగా పాత నిబంధన గుర్తిస్తుంది, కాని దృశ్యమైన ఇశ్రాయేలు దేశములోనే ఒక ఆత్మీయ భిన్నత్వము ఉన్న విషయమును మనము గ్రహించాలి. దానిలో కూడా అవిశ్వాసులు మరియు నిజమైన విశ్వాసులు ఉండేవారు. ఇశ్రాయేలు దేశములోని అనేకమంది పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు నిజముగా నమ్మలేదని పాత నిబంధన నివేదిక స్పష్టము చేస్తుంది, కాని ఇతరులు దేవుని వాగ్దానములను నమ్మిన నిజమైన విశ్వాసులైయున్నారు. స్పష్టముగా, ఇశ్రాయేలులో ప్రతి ఒక్కరు, విశ్వాసులు మరియు అవిశ్వాసులు కూడా, దేవుని నుండి అనేక విశేషమైన తాత్కాలిక ఆశీర్వాదములను పొందుకున్నారు. వారందరు ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించబడ్డారు; వారంతా సీనాయి యొద్ద దేవునితో నిబంధన అనుబంధములోనికి తేబడ్డారు; వారందరికీ విశ్వాసము చూపుటకు అనేక అవకాశములు ఇవ్వబడ్డాయి మరియు వారందరికీ వాగ్దాన దేశములోనికి ఆహ్వానము ఇవ్వబడింది. అయితే వారిలో కొన్ని ప్రాముఖ్యమైన భేదములు కూడా ఉన్నాయి. ఒక వైపున, ఇశ్రాయేలులోని అవిశ్వాసులు అపనమ్మకత్వము ద్వార తమ హృదయముల యొక్క నిజమైన స్వభావమును చూపారు. వారిని నిజమైన పశ్చాత్తాపము మరియు రక్షించు విశ్వాసములోనికి ఆహ్వానించుటకు అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు రూపొందించబడినవి.

మరొక వైపు, ఇశ్రాయేలులోని నిజమైన విశ్వాసులు దేవుని వాగ్దానములను నమ్మి, వారు చూపిన నమ్మకత్వము ద్వారా తమ హృదయముల యొక్క నిజమైన స్వభావమును కనుపరచారు. ఈ నిజమైన విశ్వాసులు విశ్వాసములో ఎదుగునట్లు ఉండుటకు అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు రూపొందించబడినవి. ఇప్పుడు అపనమ్మకత్వము వలన, ఇశ్రాయేలులోని అవిశ్వాసులు కేవలం తాత్కాలిక ఆశీర్వాదములను పొందుకున్నారు. అయితే నిత్యత్వములో వారు దేవుని యొక్క అంతిమ,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నిత్య తీర్పును పొందుకుంటారు. నిజమైన విశ్వాసులు అబ్రాహాము యొక్క నిజమైన సంతానము, అనగా ఆత్మీయ వారసులైయున్నారు, మరియు వీరు అనేక తాత్కాలిక ఆశీర్వాదములను మాత్రమేగాక, ఒక దినమున క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిలో అబ్రాహాము యొక్క స్వాస్థ్యమైన నిత్య ఆశీర్వాదములను అనుభవించు పిల్లలైయున్నారు. రోమా. 9:6-8లో పౌలు ఈ దృష్టికోణమును చాలా బలముగా వాదించాడు. అక్కడ ఆయన చెప్పిన మాటలను వినండి:

> ఇశ్రాయేలు సంబంధులందరును ఇశ్రాయేలీయులు కారు. అబ్రాహాము సంతానమైనంత మాత్రముచేత అందరును పిల్లలు కారు గాని ఇస్సాకువల్లనైనది నీ సంతానము అనబడును. అనగా శరీరసంబంధులైన పిల్లలు దేవుని పిల్లలు కారు గాని వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని యెంచబడుదురు (రోమా. 9:6-8).

సరే, ఇదే విధమైన ఆత్మీయ భిన్నత్వము క్రీస్తు సంఘములో కూడా ఉనికిలో ఉండుటను చూచుట అంత కష్టమైన పనేమీ కాదు. బాప్తిస్మము ద్వారా క్రొత్త నిబంధనలో దృశ్యమైన సంఘముతో పాలివారైనవారిలో రెండు రకముల ప్రజలు ఉన్నారు: అవిశ్వాసులు మరియు విశ్వాసులు. అవును, దేవునితోను మరియు ఆయన ప్రజలతోను సంబంధములు కలిగియుండుట ద్వారా పాత నిబంధనలో ఇశ్రాయేలు అంతా అనేక తాత్కాలిక లాభములను అనుభవించిన విధముగానే, క్రీస్తు సంఘములో పాలివారైన అందరికి అనేక తాత్కాలిక ఆశీర్వాదములు ఇవ్వబడినవి. వారికి ప్రేమించు సమాజముంది; వారికి దేవుని వాక్యము మరియు సంస్కారములు ఉన్నాయి; వారికి సువార్త వివరించబడి అందించబడుతుంది. అయితే దృశ్యమైన సంఘములో అనేకమంది అపనమ్మకత్వము ద్వారా తమ హృదయముల యొక్క నిజమైన స్వభావమును చూపుతారు. మరియు నిజమైన పశ్చాత్తాపము మరియు రక్షించు విశ్వాసము కొరకు పిలుపునిచ్చుట ద్వారా సంఘములోని అవిశ్వాసులకు అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు అనువర్తించబడాలి.

కాని దృశ్యమైన సంఘములోనే నిజమైన విశ్వాసులు కూడా ఉన్నారు, వీరు దేవుని వాగ్దానములను నమ్ముతారు మరియు నమ్మకత్వము ద్వారా తమ హృదయముల యొక్క స్వభావమును కనుపరుస్తారు. తమ జీవితకాలమంతా విశ్వాసములో ఎదుగునట్లు వారిని ప్రోత్సహించుట ద్వారా ఈ నిజమైన విశ్వాసులకు అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు అనువర్తించబడాలి. ఇప్పుడు వారి అపనమ్మకత్వము కారణంగా, సంఘములోని అవిశ్వాసులు కేవలం తాత్కాలిక ఆశీర్వాదములను మాత్రమే పొందుకుంటారు. నిత్యత్వములో, వారు దేవుని యొక్క నిత్య తీర్పును పొందుకుంటారు. అయితే అబ్రాహాము యొక్క నిజమైన సంతానము, అబ్రాహాము యొక్క నిజమైన పిల్లలు, క్రీస్తునందు నమ్మికయుంచినవారు కేవలం అనేక తాత్కాలిక ఆశీర్వాదములను పొందుకొనుట మాత్రమే కాదుగాని, ఒకదినమున వారు తమ శాశ్వత ప్రతిఫలమును, క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిలో అబ్రాహాము స్వాస్థ్యమును పొందుతారు.

ఇందు వలనే యాకోబు 2:21-22లో యాకోబు అబ్రాహామును గూర్చి ఈ విధంగా వ్రాశాడు. అవిశ్వాసులు మరియు నిజమైన విశ్వాసులు ఉన్న దృశ్యమైన క్రైస్తవ సంఘమునకు వ్రాస్తూ అతడు ఈ మాటలను పలికాడు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మన పితరుడైన అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలిపీఠము మీద అర్పించినప్పుడు అతడు క్రియలవలన నీతిమంతుడని తీర్పు పొందలేదా? విశ్వాసము అతని క్రియలతోకూడి కార్యసిద్ధి కలుగజేసెననియు, క్రియలమూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమైనదనియు గ్రహించుచున్నావు గదా? (యాకోబు 2:21-22).

అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు తమ వేషధారణను విడచిపెట్టమని సంఘములోని అవిశ్వాసులను హెచ్చరిస్తాయని మరియు నమ్మకముగా జీవించుట ద్వారా తమ విశ్వాసమును వ్యక్తపరచుట కొనసాగించమని సంఘములోని నిజమైన విశ్వాసులను ప్రోత్సహిస్తాయని యాకోబు ఇక్కడ చెబుతున్నాడు. అబ్రాహామును గూర్చిన వృత్తాంతముకు ఆధునిక అనువర్తనమును సమకూర్చుచుండగా, నేడు సంఘము యొక్క ఆత్మీయ భిన్నత్వమును గుర్తించుట ద్వారా మనము యాకోబు ఇచ్చిన ఉదాహరణను అనుసరించాలి.

## చారిత్రిక పరిస్థితి

నాల్గవదిగా, అబ్రాహాము జీవితమును ఆధునిక లోకమునకు అనువర్తించుటకు, మోషేను అనుసరించిన ఇశ్రాయేలు యొక్క చారిత్రిక పరిస్థితులు మరియు నేటి క్రైస్తవ సంఘము యొక్క పరిస్థితుల మధ్య అనేక పోలికలు ఉన్న విషయమును మనము జ్ఞాపకముంచుకోవాలి. ప్రయాణములో ఉన్న ఇశ్రాయేలీయులకు మోషే అబ్రాహాము జీవితమును గూర్చి వ్రాసిన విషయము మీకు గుర్తుండే ఉంటుంది. అతడు నిర్గమము తరువాత మొదటి తరమునకు లేక రెండవ తరమునకు వ్రాసినప్పటికీ, అతని వాస్తవిక శ్రోతలు రెండు ప్రపంచముల మధ్య ప్రయాణము చేశారు. ఒక వైపున, వారు ఐగుప్తు బానిసత్వమును విడిచిపెట్టారు. అయితే మరొక వైపున, వారు కనాను అను వాగ్దాన దేశములోనికి ఇంకా చేరియుండలేదు. లేక మరొక మాటలో, ఇశ్రాయేలు దేశము తమ పాత లోకములో నుండి ఆరంభ విమోచనను పొందుకుందిగాని, వారు తమ నూతన లోకములోనికి ప్రవేశించలేదు. ఫలితంగా, ఐగుప్తుతో తమకున్న అనురాగములన్నిటిని విడిచిపెట్టమని మరియు దేశములో విజయమును పొందుటకు ముందుకు కొనసాగమని ప్రోత్సహించుటకు మోషే ఇశ్రాయేలుకు వ్రాశాడు.

వాస్తవిక శ్రోతల యొక్క చారిత్రిక పరిస్థితికి ఆధునిక అనువర్తనము ప్రాముఖ్యమైయున్నది ఎందుకంటే నేడు క్రైస్తవ సంఘము ఒక పోలికగల చారిత్రిక పరిస్థితిలో ఉన్నది. ఇశ్రాయేలు ఐగుప్తు బానిసత్వము నుండి విమోచించబడి వాగ్దాన దేశములో మహిమకరమైన జీవితము వైపుకు కొనసాగుచుండిన విధముగానే, క్రీస్తు సంఘము క్రీస్తు భూమి మీద నివసించినప్పుడు చేసిన కార్యము ద్వారా పాపము యొక్క అధికారము నుండి విమోచించబడినది కాని క్రీస్తు తిరిగివచ్చునప్పుడు కలుగు నూతన సృష్టి యొక్క మహిమ వైపుకు అది నేడు కూడా పయనిస్తూ ఉంది. ఈ పోలికగల పరిస్థితులు అబ్రాహాము జీవితమును నేటి సంఘమునకు అనువర్తించుటకు ఒక ఆకారమును మనకు అందిస్తాయి. ఒక స్థలము నుండి మరొక స్థలమునకు వారు చేయుచుండిన ప్రయాణములో వారిని ప్రోత్సహించుటకు అబ్రాహామును గూర్చి మోషే వ్రాసిన విధముగానే, మరణ లోకములో నుండి నిత్య జీవముగల క్రొత్త లోకములోనికి మనము చేయు ప్రయాణములో అతని వృత్తాంతములు మనలను ప్రోత్సహిస్తాయి మరియు నడిపిస్తాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ చారిత్రిక సమాంతరతలు అనువర్తన పట్ల మనకు ఇలాంటి ధోరణిని కలిగిస్తాయని మనము నిశ్చయత కలిగియుండాలి, ఎందుకంటే అపొస్తలుడైన పౌలు పాత నిబంధనను కొరింథులోని సంఘమునకు అనువర్తించుచుండగా అతడు వీటిని ఉపయోగించాడు. 1 కొరింథీ. 10:1-6లో అతడు మోషే శ్రోతలు మరియు సంఘము మధ్య చూపిన చారిత్రిక పోలికలను గూర్చి వినండి.

> సహోదరులారా, యీ సంగతి మీకు తెలియకుండుట నాకిష్టములేదు. అదేదనగా, మన పితరులందరు మేఘముక్రింద నుండిరి. వారందరును సముద్రములో నడచిపోయిరి. అందరును మోషేనుబట్టి మేఘములోను సముద్రములోను బాప్తిస్మము పొందిరి. అందరు ఆత్మ సంబంధమైన ఒకే ఆహారమును భుజించిరి; అందరు ఆత్మ సంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా తమ్మును వెంబడించిన ఆత్మసంబంధమైన బండలోనిది త్రాగిరి; ఆ బండ క్రీస్తే. అయితే వారిలో ఎక్కువ మంది దేవునికిష్టులుగా ఉండకపోయిరి గనుక అరణ్యములో సంహరింపబడిరి. వారు ఆశించిన ప్రకారము మనము చెడ్డవాటిని ఆశించకుండునట్లు ఈ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి (1 కొరింథీ. 10:1-6).

సులువుగా చెబుతే, అరణ్యములో మోషేను అనుసరించిన ఇశ్రాయేలీయులు క్రైస్తవుల అనుభవములను పోలిన అనుభవములను కలిగియున్నారని పౌలు గుర్తించాడు. మనము క్రీస్తు ద్వారా విమోచింపబడినట్లు వారు మోషే ద్వారా విమోచింపబడ్డారు. క్రైస్తవులు క్రీస్తులో బాప్తిస్మము పొందినట్లు వారు మోషే ద్వారా బాప్తిస్మము పొందారు. క్రైస్తవులు ప్రభురాత్రి భోజనము అను సంస్కారములో నుండి తిని, త్రాగు విధముగానే వారు దేవుని నుండి వచ్చిన మన్నాను తిన్నారు మరియు నీటిని త్రాగారు. అయినను, ఇశ్రాయేలు అనుభవించిన ఈ ఆరంభ కృపా అనుభవములు వారిని ఒక పరిశీలన కాలములోనికి, అనగా వారు వాగ్దాన దేశము వైపుకు ప్రయాణించుచుండగా పరీక్ష కాలములోనికి నెట్టాయి. మరియు విచారకరముగా, మోషే దినములలోని ఇశ్రాయేలీయులలో అనేకమందిని బట్టి దేవుడు సంతోషించలేదు కాబట్టి వారు అరణ్యములో మరణించారు. కాబట్టి ఇశ్రాయేలు అనుభవములో నుండి, వారు చేసిన ప్రయాణములో నుండి సంఘముగా క్రైస్తవులు నేర్చుకోవాలని చెబుతూ పౌలు ముగించాడు. పౌలు యొక్క ఉదాహరణలో నుండి, అబ్రాహాము జీవితమును క్రైస్తవ సంఘమునకు ఏ విధముగా అనువర్తించాలి అను విషయమును గూర్చి మనము అనేక విషయములను నేర్చుకోవచ్చు.

అబ్రాహాము జీవితమును గూర్చి మోషే వ్రాసిన వృత్తాంతములు ఐగుప్తు నుండి తమను విమోచించుట ద్వారా దేవుడు చేసిన కార్యములను చూచుటకు మరియు వాగ్దాన దేశము వైపుకు ప్రయాణము చేయుచుండగా వారు నమ్మకముగా ఉండుటకు ఇశ్రాయేలును పురికొల్పాయి. ఇంచుమించు ఇదే విధముగా, మన ప్రయాణములో మనలను ప్రోత్సహించు విధముగా అబ్రాహామును గూర్చిన వృత్తాంతములను మనము నేటి సంఘమునకు అనువర్తించాలి. రాజ్యము యొక్క ఆరంభములో ఆయన చేసిన కార్యములను బట్టి మనము క్రీస్తుకు నమ్మకస్తులముగా ఉండాలి. మన దినములలో ఆయన రాజ్యము వ్యాప్తి చెందుచుండగా మనము నమ్మకత్వముతో ముందుకు కొనసాగాలి మరియు క్రొత్త



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆకాశములు మరియు క్రొత్త భూమిలోనికి ప్రవేశించినప్పుడు మన ఆత్మీయ యాత్ర ముగించబడు దినము కొరకు మనము ఎదురుచూడాలి.

కాబట్టి అబ్రాహాము జీవితము యొక్క ఆధునిక అనువర్తనమును మనము చూచుచుండగా, అబ్రాహాము మరియు యేసుకు మధ్య ఉన్న సంబంధములను గూర్చి మాత్రమే మనము ఆలోచన చేయకూడదు. అబ్రాహాము వృత్తాంతములను మొదటిగా పొందుకున్న ఇశ్రాయేలు దేశము మరియు క్రైస్తవ సంఘమునకు మధ్య ఉన్న సంబంధముల మీద కూడా మనము దృష్టిపెట్టాలి. పాత నిబంధన ఇశ్రాయేలు మరియు క్రొత్త నిబంధన సంఘము అబ్రాహాము యొక్క సంతానమైయున్నారు; మనము ఇరువురము మిశ్రమ జాతీయ గుర్తింపును కలిగియున్నాము; మనమిరువురము ఆత్మీయ భిన్నత్వము కలిగియున్నాము మరియు మహిమకరమైన దేవుని రాజ్య లక్ష్యము వైపుకు మనమిరువురము ప్రయాణించుచున్నాము.

## ముఖ్య అంశములు

నేడు లోకములో అబ్రాహాము సంతానము యొక్క కొనసాగింపుగా అబ్రాహాము యొక్క జీవిత వృత్తాంతములు క్రైస్తవ సంఘమునకు అనువర్తించబడతాయని చూశాము కాబట్టి, ఈ అనువర్తన ప్రక్రియ అబ్రాహాము జీవితమునకు ఇవ్వబడిన నాలుగు ముఖ్య అంశములను ఏ విధంగా తాకుతుందో ఇప్పుడు మనము చూద్దాము. క్రీస్తులో మన అనుదిన జీవితములను గూర్చి ఈ అంశములు ఏమి చెబుతాయి?

అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు నాలుగు ముఖ్య అంశములను ప్రస్తావించాయని మీకు గుర్తుండే ఉంటుంది: దేవుని కృప, అబ్రాహాము చూపిన స్వామిభక్తి, అబ్రాహాముకు దేవుడిచ్చిన వాగ్దానములు, మరియు అబ్రాహాము ద్వారా దేవుడిచ్చిన ఆశీర్వాదములు. రానున్న పాఠములలో, అబ్రాహాము సంతానముగా ఈ అంశములు మన జీవితములతో ఏ విధంగా మాట్లాడతాయో మరలా మరలా చూద్దాము. అయితే ఇప్పుడు, మనము అనుసరించవలసిన కొన్ని సామాన్య నిర్దేశనములను మాత్రమే చూద్దాము. మొదటిగా దేవుని కృప అను అంశమును చూద్దాము.

### దేవుని కృప

దేవుడు అబ్రాహాముకు కృపను అతని జీవితము యొక్క ఆరంభములో మాత్రమే చూపలేదుగాని, భూమి మీద అతడు నివసించిన ప్రతి దినమున చూపాడు. మరియు లేఖనములు స్పష్టముగా బోధించుచున్నట్లు, దేవుడు అబ్రాహాముకు కృపను చూపిన విధముగానే, దేవుడు నేడు క్రైస్తవులకు కూడా కృపను చూపుతున్నాడు మరియు అది మనలను క్రీస్తులో స్థాపించి, నడిపిస్తుంది. ఎఫెసీ 2:8-9లో పౌలు ఇలా వ్రాశాడు,

> మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు (ఎఫెసీ 2:8-9).

క్రీస్తులో రక్షణ దేవుడిచ్చిన కృపా బహుమానము; మనము కలిగియున్న విశ్వాసము కూడా ఆయన యొద్ద నుండే వస్తుంది. మనము దేవుని కనికరము మీద ఎంత ఆధారపడతామంటే, మన క్రైస్తవ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

జీవితములలో అనుదినము మనము ఆ కనికరములో నివసించుట కొనసాగిస్తాము. దేవుని యొక్క కొనసాగించు కృప లేకుండా, నమ్మకముగా ఉండుటకు మనము చేయు ప్రయత్నములన్ని నిష్ఫలమవుతాయి.

ఈ కారణము చేత, అబ్రాహాము జీవిత వృత్తాంతములను వినుచుండగా తమ జీవితములోని దేవుని కృప యొక్క అద్భుతమును గూర్చి మోషేను అనుసరించిన ఇశ్రాయేలీయులు నేర్చుకున్న విధముగానే, క్రీస్తు అనుచరులముగా, సమూహికముగాను వ్యక్తిగతముగాను, అబ్రాహాముకు దేవుడు కనికరమును చూపిన విషయమును మనము చదివిన ప్రతిసారి, దేవుడు మన కొరకు చేసిన కార్యములను బట్టి కృతజ్ఞులుగా ఎలా ఉండాలో నేర్చుకొనుటకు మనకు అవకాశం లభిస్తుంది. దేవుడు మనకు కనికరమును సమృద్ధిగా చూపాడు మరియు ఆ కనికరమును కనుగొని దాని మీద ఎలా ఆధారపడాలో మనము నేర్చుకోవాలి.

## అబ్రాహాము చూపిన స్వామిభక్తి

ఇంచుమించు ఇదే విధముగా, అబ్రాహాము చూపిన స్వామిభక్తి అను అంశము క్రీస్తు అనుచరులకు అనేక స్థాయిలలో అనువర్తించబడుతుంది. అబ్రాహాము జీవితమును మనము అధ్యయనం చేయుచుండగా, దేవునిని విధేయతతో సేవించమని అబ్రాహాముకు ఆజ్ఞ ఇవ్వబడిన అనేక సందర్భములను మనము చూస్తాము. అవును, అతడు ఈ లోకములో సంపూర్ణ సిద్ధిని పొందలేదు, కాని అతడు నిజమైన విశ్వాసము యొక్క ఫలమును కనుపరచాడు. ఇప్పుడు, పాత నిబంధనలో కూడా, నమ్మకమైన విధేయత ఎల్లప్పుడు దేవుని కనికరము మరియు కృప మీద ఆధారపడి ఉండేదని మనము జ్ఞాపకముంచుకోవాలి. కాబట్టి, ఈ ఉద్ఘాటన ఒక విధమైన ధర్మశాస్త్రవాదమని మనము పొరపాటు పడకూడదు. ఏది ఏమైనా, పాత నిబంధనలో వలెనె, నేడు కూడా నిజమైన విశ్వాసులు దేవుని కృపకు దేవునికి చేయు నమ్మకమైన సేవ ద్వారా స్పందించాలి.

ఇందువలనే క్రీస్తు అనుచరులు స్వామిభక్తిని చూపవలసిన బాధ్యతను కలిగియున్నారని క్రొత్త నిబంధన మరలా మరలా ఉద్ఘాటిస్తుంది. ఎఫెసీ. 2:8-10లో పౌలు కృపను మరియు స్వామిభక్తిని జతపరచిన విధానమును వినండి.

> మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము (ఎఫెసీ. 2:8-10).

10వ వచనము స్పష్టము చేయుచునట్లు, సత్క్రియలను చేయు బాధ్యత నేడు క్రైస్తవులకు ఉంది. ఆయనకు నమ్మకముగా ఉండుటకు దేవుడు మనకు రక్షించు విశ్వాసమును అనుగ్రహిస్తాడు. కాబట్టి, అబ్రాహాము జీవితము మానవ స్వామిభక్తికి సంబంధించిన సమస్యలను లేవనెత్తు ప్రతిసారి, ఈ నైతిక బాధ్యతలను మన జీవితములకు అనువర్తించుకొను స్థితిలో మనము ఉంటాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## అబ్రాహామునకు ఆశీర్వాదములు

మూడవదిగా, అబ్రాహామునకు ఇవ్వబడిన ఆశీర్వాదములు క్రైస్తవ జీవితమునకు అనువర్తించబడు మార్గములను కూడా మనము ఎరిగియుండాలి. దేవుడు అబ్రాహాముకు మరియు అతని సంతానమునకు గొప్ప ఆశీర్వాదములను వాగ్దానము చేశాడని మీకు జ్ఞాపకముండే ఉంటుంది. తుదకు, వారు గొప్ప ఖ్యాతిని పొందిన ఐశ్వర్యవంతమైన దేశమవుతారు. మరియు ఈ అంతిమ ఆశీర్వాదముల యొక్క ముందస్తు సూచనలను దేవుడు పితరునికి ఇచ్చిన సందర్భాలను అబ్రాహామును గూర్చిన వృత్తాంతములలో మనము చూస్తాము.

వారు తమ అంతిమ ఆశీర్వాదముల కొరకు ఎదురుచూచుచుండగా అబ్రాహామునకు ఇవ్వబడిన వాగ్దానములు వారి జీవితములలో నెరవేర్చబడినట్లు ఇశ్రాయేలు యొక్క వాస్తవిక శ్రోతలు చూసినట్లే, నేటి క్రైస్తవులముగా అవి సంపూర్ణముగా మనకు కలుగు దినము కొరకు ఆశతో ఎదురుచూచుచుండగా, ఈ ఆశీర్వాదముల యొక్క ముందస్తు సూచనలను మనము ఇప్పుడే ఇక్కడే అనుభవిస్తాము. క్రీస్తు తిరిగివచ్చినప్పుడు మనము పొందుకొను అంతిమ ఆశీర్వాదముల కొరకు నిరీక్షించుచు మన అనుదిన జీవితములను మనము గడుపుచుండగా ఈ జీవితములో మనము చూసే ఆశీర్వాదములు మనకు గొప్ప ప్రోత్సాహమును అందిస్తాయి.

## అబ్రాహాము ద్వారా ఆశీర్వాదములు

చివరిగా, అబ్రాహామును గూర్చిన వృత్తాంతములు అబ్రాహాము ద్వారా దేవుడు లోకమునకు ఇవ్వబోవు ఆశీర్వాదముల మీద దృష్టిపెడుతుండగా, మన ద్వారా లోకమునకు కలుగు ఆశీర్వాదములను గూర్చి సమీక్షించు అవకాశము క్రైస్తవులకు కలుగుతుంది. ఒక దినమున అబ్రాహాము దేవుని ఆశీర్వాదములను భూమి మీద ఉన్న దేశములన్నిటితో పంచుకొనుటకు గాను తన విరోధుల నుండి భద్రత మరియు స్నేహితుల నుండి ఆశీర్వాదములు అబ్రాహామునకు వాగ్దానము చేయబడినవని మీకు జ్ఞాపకముండియుంటుంది. అంతేగాక, అబ్రాహామును గూర్చిన వృత్తాంతములన్నిటిలో, అన్ని రకముల ప్రజలకు దీవెనగా ఉండుటకు దేవుడు అబ్రాహామును అప్పుడప్పుడు ఉపయోగించుకున్నాడు.

ఆదికాండము యొక్క వాస్తవిక శ్రోతలు ఈ సన్నివేశములను గూర్చి నేర్చుకున్నప్పుడు, తమ దినములలో జరుగుచున్న సన్నివేశములను జ్ఞాపకము చేసుకొనుటకు వారికి అనేక అవకాశములు దొరికాయి. వారు పలు రకముల ప్రజలను ఎదుర్కొనుచుండగా లోకమునకు దేవుని ఆశీర్వాదములను తెచ్చు పాత్రలుగా వారు అనేక విధాలుగా సేవించుటకు మార్గదర్శకమును పొందారు. విరోధుల నుండి దేవుడిచ్చు భద్రతను గూర్చి వారు నిశ్చయతను పొందారు మరియు దేవుని రాజ్యము యొక్క ఆశీర్వాదములను తమ పొరుగువారికి పంచుటకు కృషి చేస్తూ ముందుకు సాగిపోయారు.

ఇంచుమించు ఇదే విధముగా, నేడు క్రైస్తవులముగా మనము ఈ ఆలోచనను మన జీవితములకు కూడా అనువర్తించుకోవాలి. మనము కూడా దేవుని భద్రతను గూర్చిన నిశ్చయతను పొందియుండవచ్చు మరియు దేవుని రాజ్యమును భూదిగంతముల వరకు వ్యాపింపజేయుట ద్వారా భూమి మీద ఉన్న దేశములన్నిటికి ఆశీర్వాదముగా ఉండుటకు మనము ప్రోత్సాహమును పొందుకోవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ముగింపు

అబ్రాహాము జీవితము యొక్క ఆధునిక అనువర్తనమును గూర్చిన ఈ పాఠంలో, పితరునికి ఆపాదించబడిన ఆదికాండములోని అధ్యాయములు నేడు మన లోకమునకు ఔచిత్యముగా ఎలా ఉన్నాయో మనము చుశాము. బైబిలులోని ఈ భాగము పట్ల క్రైస్తవ అవగాహన అబ్రాహాము యొక్క గొప్ప సంతానముగా క్రీస్తు వైపుకు దృష్టిని ఆకర్షిస్తుంది అని మొదటిగా మనము చూశాము. అబ్రాహాము జీవితములో మనము చూసే అంశములను క్రీస్తు నెరవేర్చుచున్న మార్గముల కొరకు అది వెదకుతుంది. అంతేగాక, అబ్రాహాము యొక్క సమూహిక సంతానమైన సంఘమునకు అబ్రాహాము జీవితము ఏ విధంగా అనువర్తించబడుతుందో కూడా మనము చూశాము. క్రీస్తులో పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు లేఖనములలోని ఈ భాగములో ఉన్న బోధనలకు అనుగణంగా ఎలా జీవించాలో మనము చూశాము.

ఆదికాండములో అబ్రాహాము జీవితమును మనము మరింత క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు, పితరుని జీవితమును నేడు మన జీవితములకు అనువర్తించుకొనుటకు మనకు అనేక అవకాశములు లభిస్తాయి. తండ్రియైన అబ్రాహామును గూర్చి మోషే ఇచ్చిన కథనము మన హృదయములను పితరుని వైపుకు మాత్రమే ఆకర్షించదుగాని, అబ్రాహాము సంతానమైన క్రీస్తు వైపుకు, మరియు క్రీస్తులో మనము కూడా అబ్రాహాము పిల్లలమైయున్నామను మరియు అబ్రాహాము వాగ్దానములకు వారసులమైయున్నామను అద్భుతము వైపునకు కూడా ఆకర్షిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.